# మంత్రి పొన్నం చర్చకు వస్తే సిద్ధమే

**బీఆర్ఎస్ సీనియర్ నేత, సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మధు**



మాట్లాడుతున్న మాట్ల మధు

సిరిసిల్ల రూరల్, మార్చి 14 : పన్నెండు ఏండ్ల క్రితం సర్పంచ్ ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్ డబ్బులు ఇచ్చారనే ఆరోపణలపై మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చకు రావాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్ల మధు డిమాండ్ చేశారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 రోజులుగా జరుగుతున్న పరిణామాలు ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. తనపై కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 12 ఏండ్ల క్రితం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్ డబ్బులు ఇచ్చారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ ఆరోపణలను ఇప్పటికే ఖండించానని, ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు తప్పించుకోవడానికి, తనపై వ్యక్తి గతంగా, కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా సిరిసిల్ల తంగళ్లపల్లి నేతలతో వ్యక్తిగతంగా దూషించడాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ నెల 15న సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాకు వస్తానని, మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇచ్చినట్లు పొన్నం చెబితే, దేనికైనా సిద్ధమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు తీరు మార్చుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో కుర్మా రాజయ్య, రమేశ్, అత్మకూరి చంటి, గుండు ప్రేమ్‌కుమార్, సిలువేరీ చిరంజీవి, గొడిసెల ఎల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి, అమర్‌రావు, మల్లారాపు నరేశ్, జీవన్ ఉన్నారు.

## డయల్ యువర్ డీఎం

వేములవాడ రూరల్, మార్చి 14: వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించినట్లు డీఎం శ్రీనివాస్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా పలు సూచనలు, సలహాలు అందజేశారన్నారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి స్పందన బాగుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసీ సంస్థలాభాల్లో భాగస్వామ్యులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Bhukya Shravani, D/o. Najam, Aged 21 Yrs, Occ: Business, R/o. 3-111/3, Almaspoor V/o Yellareddypet M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The open place of dismantled House bearing Gram Panchayat No. 4-120/13/2, Area: 121 square yards equivalent to 101.17 square meters in Gramakantam, No survey no, situated at Almaspur V/o Yellareddypet M/o Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: House of Ammulu '9' own way & House of Bhukya Shankar
South: Open place of Gurijala Mohan Reddy & Malla Reddy
East: Open place of Bukya Jyothi
West: Agricultural land of Kishan Reddy

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.


### ప్రజాప్రతినిధుల సిఫారసును అనుమతించాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, మార్చి 14: తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేకలను అనుమతించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాదిరిగానే తిరుమలలో తెలంగాణ భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించాలన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధి లేఖలను అనుమతించేలా టీటీడీ చైర్మన్, టీటీడీ ఈవో, టీటీడీ అడిషనల్ ఈవో చర్యలు తీసుకోవాలని ఆయన కోరినట్లు తెలిపారు.


**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Banoth Laila, W/o. Abhilash, Aged 35 Yrs, Occ: Business, R/o. 4-49, Rangampet H/o Kancherla v/o Veernapalle M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The Tiled Roof House, H.No. 3-98/2, with open place Area: 266.66 sq.yds (Plinth Area: 690 Sq.fts) situated at Erragadda Thanda H/o Kancherla V/o Veernapalle M/o Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: Open Land of Banothu Abhilash
South: Open Land of Banothu Abhilash
East: Own way After than GP Road and open Lands of Banoth Abhilash
West: Open Land of Deshayi

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Anarasi Ellesham, S/o. Yellaiah, Aged 48Yrs, Occ: Business, R/o. 2-51, Gandilachapet V/o Sircilla M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The open place bearing Sy.No. 54/A & 55/A, Area: 242 sq.yds, situated at Sardapoor V/o Sircilla M/o Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: Open plot of Anarasi Mallesham
South: Open plot of Sadula Thirupathi
East: 12 feet Road
West: Road

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Siricilla Branch, Dist. Rajanna Siricilla** agreed to accord Loan to Myakala Kanukavva, W/o. Nampelli, Aged 56 Yrs, Occ: Business, R/o. 2-44, Gandilachampet V/o Thangallapally M/o Rajanna Sircilla Dist, (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

The open place, Area: 214.17 sq.yds ext to 179.07 Sq.Mtrs, in Sy.No. 433/2/1, situated at Venkatapuam V/o Yellareddypet M/o Rajanna Sircilla Dist.

**Bounded by:**
North: Open place of others
South: Open place of Pokala Vijay
East: 24'-0" Road
West: Open place of Myakala Nampelli

Sd/- R. Jagadishwer Rao, Advocate
Nizamabad. Cell No: 98480 94409.



నమస్తే తెలంగాణ CLASSIFIED

**PLOT FOR SALE**



★హైదరాబాద్‌లో నూతన నగరం ఫ్యూచర్ సిటీ శ్రీశైలం హైవే మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్స్ కలవు. 100 చ.గజాలు 6 లక్షలు మాత్రమే... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 100% రిటర్న్స్... EMI కలదు. Cont: 8008091512.
NT-330716

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189




వన్‌పల్లిలోని హన్మయ్య చెరువులో అచ్చుకట్టి పండిస్తున్న వరి పంట

# చెరువు కబ్జా!

- ఎండిన చెరువుపై పలువురి కన్ను
- అసహనం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- వన్‌పల్లి హన్మయ్యచెరువు ప్రశ్నార్థకం
- లక్షలు పెట్టిన కట్టకు పొంచి ఉన్న ప్రమాదం



చెరువులో ఉన్న అటవీ భూమిని చదును చేసి అచ్చుకట్టేందుకు యత్నిస్తున్న స్థలం

ఎల్లారెడ్డిపేట, మార్చి 14: అడవులు, చెరువులు బతికించేందుకు గత ప్రభుత్వం చేసిన ప్రయత్నంలో భాగంగా మిషన్ కాకతీయ, హరితహారం కార్యక్రమాలు ప్రకృతికి పండుగను తెస్తే ప్రస్తుతం అవే చెరువులు, అడవులపై కన్నేసిన కబ్జాదారులు వాటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్న తీరుపై పర్యావరణ ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్ల మెట్ట ప్రాంతం కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి చెరువులను నింపేందుకు మాజీ ముఖ్యమంత్రి రూ. 166 కోట్లు కేటాయించి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేశారు. మల్కపేట రిజర్వాయర్ నుంచి సింగ సముద్రంకు గ్రావిటీ కాల్వ ద్వారా సాగునీరు అందించాలని మధ్యలో అల్మాస్‌పూర్ వద్ద పంప్‌హౌస్ ఏర్పాటు చేసి అక్కడ నుంచి లిఫ్టు చేసి రాయిని చెరువును నింపి ఇందులో భాగంగానే 29.40ఎకరాల విస్తీర్ణం ఉన్న వీర్నపల్లి మండలం వన్‌పల్లిలోని హన్మయ్య చెరువును నింపే ప్రణాళికలు చేశారు. దాని కింద ఉన్న ఆయకట్టు రైతులకు మేలు చేసేందుకు చెరువు మరమ్మతు పనులు చేశారు. మూడు మీటర్లుగా ఉన్న కట్టను ఆరుమీటర్ల వైశాల్యానికి పెంచారు. కట్టకు రిబెట్‌మెంట్ చేసి మత్తడి మరమ్మతు పనులు కూడా పూర్తి చేశారు. కంచర్ల నుంచి వీర్నపల్లి వరకు ఒకటిన్నర కిలోమీటర్ల నిడివిగల పైప్‌లైన్‌కు అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో పైప్‌లైన్ పనులు నిలిచిపోయాయి. ఇదే సమయంలో ప్రభుత్వం మారడంతో పరిస్థితులన్నీ తలకిందులయ్యాయి. హన్మయ్య చెరువు కూడా ఎండిపోవడంతో అందులో కొందరు అచ్చుకట్టి సేద్యం చేసేందుకు ప్రయత్నించడం, కొందరు చెరువులో ఉన్న అటవీశాఖ భూమిని సైతం చదును చేసి యథేచ్ఛగా పొలం చేసుకునే ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. చదును చేస్తున్న వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. చెరువు కబ్జాపై నీటిపారుదలశాఖ, రెవెన్యూశాఖ, అటవీశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. 29.40 ఎకరాల విస్తీర్ణం గల చెరువులో ఎలాంటి పట్టా భూమి లేదని అధికారులు చెబుతున్నప్పటికీ కొందరు తమకు పట్టా ఉందని అందులో యథేచ్ఛగా సాగు చేస్తున్నారు. పట్టా ఉన్నా ఎండాకాలం ఏక్‌ఫసల్ నిబంధన ప్రకారం అచ్చుకట్టి పొలం చేయకుండా ఉన్న దాన్ని దున్నాలనే నిబంధన కూడా పాటించడం లేదని దీంతో చెరువు వైశాల్యం తగ్గి వర్షాకాలం నీళ్లు నిండితే కట్టకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కట్ట వెలుపల కూడా చెరువు కట్టను ఎక్స్‌కవేటర్‌తో చెక్కి పొలం చేశారని ఇది కట్టకు ముప్పుతెచ్చే అవకాశముందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై అటవీశాఖ, నీటిపారుదల శాఖ అధికారులకు ఇదివరకే పలుమార్లు చెప్పినప్పటికీ పరిష్కారం చూపడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా చెరువును యథాతథంగా పూర్తి ఎఫ్‌టీఎల్‌గా ఉంచేందుకు అధికారులు ప్రయత్నించాలని గ్రామస్తులు వేడుకున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేయించి చెరువు హద్దులు నిర్ధారించి కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు. దీనిపై ఇరిగేషన్ డీఈ వినోద్‌కుమార్‌ను వివరణ కోరగా చెరువు కట్టకు ప్రమాదం తెచ్చే పరిస్థితి లేకుండా చూస్తామని, సిబ్బందిని పంపించి చెరువు శిఖంలో ఎవరైనా కబ్జా చేసే ప్రయత్నం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కట్టను చెక్కి సేద్యం చేసినట్లు తెలిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఎఫ్‌ఆర్‌వో ఖలీలుద్దీన్‌ను వివరణ కోరగా ఇటీవల ఓ వ్యక్తి చెరువులో ఉన్న అటవీ భూమిని చదును చేసేందుకు ప్రయత్నించిన విషయం తెలుసుకుని ఆపించామని, ఎప్పటికప్పుడు సిబ్బందికి సదరు భూమిపై దృష్టిపెట్టాలని చెబుతామని చెప్పారు. కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంఆర్‌వో మారు తీరెడ్డిని వివరణ కోరగా సర్వే నంబర్ 43లో ప్రభుత్వ భూమి అని, చెరువులో ఉన్నది చెరువు శిఖం భూమి అని తెలిపారు.

### కేసీఆర్ సారు సెరువును మంచిగజేపిచ్చిండు

పాపం కేసీఆర్ సారు సల్లగుండ, మా హన్మయ్య సెరువును మంచిగజేపిచ్చిండు. ఇప్పుడు గీ సెరువును పట్టించుకునేటోల్లు లేరు. సెరువు మొత్తం ఒడ్లుపెట్టి పంటలేసిన్రు, ఇగ నీల్లు బాగ అత్తె యాడుంటయ్. కట్ట ఉంటదా ఎవ్వలకు సెప్పినా ఎవ్వలు పట్టించుకుంటలేరు. ఇప్పుడన్న సెరువుల నీల్లు ఆగేటట్టు సెరువును మంచిగజెయ్యాలె. గొర్లకు, జీవరాశులకు సెరువుంటెనే గదా నీల్లు. ఎవ్వలకు అర్థమైతలేదు.

-కేలోత్ తేజ్యా, గొర్రెల కాపరి, కేలోత్‌తండా, వన్‌పల్లి.

### పైప్‌లైన్ వేసి చెరువును నింపాలి



మా హన్మయ్య చెరువును నింపేతందుకు అప్పుడు మల్కపేట కింద ఉన్న అన్నిటినీ కలిపి రూ.166 కోట్లు శాంక్షన్ అయినయి. అప్పుడే మల్కపేట కాల్వ పనులు జేసిన్రు. అల్మాస్‌పూర్ నుంచి లిఫ్టు ద్వారా చెరువు నింపేందుకు అన్ని పనులైనయ్. పైప్‌లైన్ కోసం ప్రయత్నించి మా చెరువును కూడా నింపితే అందరికీ లాభం జరుగుతది, భవిష్యత్తుల చెరువు కూడా ఉంటది. లేకపోతే ఇప్పటికే చెరువుల నీల్లు లీకైతున్నయ్ చెరువు విస్తీర్ణం తక్కువైపోయింది. ఇట్లనే ఉంటే కట్టగూడా ఉండదనిపిస్తున్నది. అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలి.

-కేలోత్ గణేశ్, యువరైతు, కేలోత్‌తండా, వన్‌పల్లి.

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

# సస్పెన్షన్ అప్రజాస్వామికం



పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్, మార్చి 14 : ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ మాట్లాడినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీ సురేందర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు విషయాలపై నాయకులు చర్చించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను మభ్య పెట్టి, గెలిచిన కాంగ్రెస్ పార్టీ.. హామీలను గాలికి వదిలేసి, ప్రజలను ఆగం చేస్తున్నదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎం మనోహర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేశం, భరత్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కేక్‌లు కోసి.. స్వీట్లు పంచి..



కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి, మార్చి 14 : మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండలంలోని మానాల గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలను తీర్చేందుకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. ఉమ్మడి మానాల అభివృద్ధి కోసం కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు సుంధర్‌నాయక్, నాయిని రాజేశం, గజన్‌లాల్, రాందాస్, భూమనాయక్, భూపతి, మారుతి, రాజుల నాయకులు పాల్గొన్నారు.

## మాదిగలకు న్యాయం చేయాలి



కోనరావుపేటలో రిలే నిరహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

కోనరావుపేట, మార్చి 14: మాదిగలకు న్యాయం చేయడం రేవంత్‌రెడ్డి నైతిక బాధ్యతని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల భిక్షపతి మాదిగ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో నాలుగో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలేనని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాదిగలు మౌనం వీడి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కొమ్ము రాజశేఖర్ మాదిగ, కర్రోల్ల మోహన్ మాదిగ, కర్రోల్ల దేవరాజు మాదిగ, కన్నం దేవయ్య మాదిగ, ఎనుగందుల రాజు మాదిగ, పోచయ్య మాదిగ, ప్రశాంత్ మాదిగ పాల్గొన్నారు.

## కష్టపడితేనే ఉన్నత స్థాయికి ..

- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు
- విశాల్‌రావుకు అభినందనలు



ఎంపికైన విశాల్‌రావు

ముస్తాబాద్, మార్చి 14 : కష్టపడితేనే ఉన్నతస్థాయికి చేరుకుంటారని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సూచించారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన చీటి యమున-నర్సింగరావు ప్రభుత్వ టీచర్ దంపతుల కుమారుడు విశాల్‌రావు బెంగుళూర్‌లో ఐఐటీ పూర్తి చేసి, ఓ మల్టీ నేషనల్ కంపెనీలో ఏడాదికి రూ. 35 లక్షలు ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. కాగా, శుక్రవారం కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో పాటు ఆయన అభినందించారు. గ్రామీణ స్థాయిలో పుట్టి పెరిగి ఉన్నత విద్యనభ్యసించి, ఉద్యోగం పొంది ఈ ప్రాంతానికి వన్నె తెచ్చిన విశాల్‌రావును పలువురు అభినందించారు. విద్యార్థులు విశాల్‌రావును స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగం సాధించాలని యువతకు పిలుపునిచ్చారు.

## నేటి నుంచి ఒంటిపూట బడులు

తెలంగాణ చౌక్, మార్చి 14 : నేటి నుంచి ఒంటిపూట బడులు ప్రారంభంకానున్నట్లు జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని పాఠశాలలో ఒకపూట బడులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నేటి నుంచి వచ్చే నెల 23 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. అలాగే పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలలో మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు కొనసాగుతాయని వెల్లడించారు.

## నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై కేసు

తెలంగాణ చౌక్, మార్చి 14: ఎక్కువ జీతానికి థాయిలాండ్ దేశానికి పంపిస్తానని మోసం చేసిన ఇద్దరు నకిలీ ఏజెంట్లపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని వనస్థలీపూర్‌కు చెందిన బొమ్మ రఘువసంత్ కుమార్, దాసరి ఎక్నాథ్‌గౌడ్‌ను అనే నకిలీ గల్ఫ్ ఏజెంట్లు సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేటకు చెందిన కుల్ల అరవింద్‌ను థాయిలండ్‌కు పంపిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ దేశం కాకుండా మయన్మార్‌లోని సైబర్ స్కాం చేసే ఒక ఫేక్ కంపెనీకి పంపించి, నిర్బంధంగా సైబర్ స్కాంపై ట్రైనింగ్ ఇప్పించి పని చేయమని ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు. బాధితులు ఇలాంటి పని చేయలేమని ఇంటికి తిరిగి వెళ్లాలంటే డబ్బులు చెల్లించాలని బెదిరించినట్లు పేర్కొన్నారు. ఎలాగోలా ఇతడితో పాటు మరికొంతమంది ఇండియాన్ ఎంబసీకి ఫిర్యాదు చేయగా, ఆదేశానికి చెందిన మిలటరీ వారిని కాపాడి ఇండియాకు పంపించినట్లు బాధితుడు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా ఎవ్వరైనా బాధితులుంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.



సిరిసిల్ల టౌన్ : తెలంగాణ భవన్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



వేములవాడ : రాజన్న ఆలయం ఎదుట హోలీ సంబురాల్లో యువత



చందుర్తి : రంగులు చల్లుకుంటున్న మహిళలు

# ఊరూరా అంబరాన్నంటిన హోలీ సంబురాలు

- రంగులు చల్లుకొని సందడి చేసిన చిన్నారులు
- నృత్యాలతో యువతీ యువకుల కేరింతలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**జిల్లాల్లో శుక్రవారం హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నా పెద్దా తేడాలేకుండా వీధుల్లోకి వచ్చి రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. యువతీయువకులు కేరింతలు కొడుతూ నృత్యాలతో హోరెత్తించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు రంగులు పూసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.**



గంభీరావుపేట : హోలీ ఆడుతున్న చిన్నారులు



రుద్రంగిలో..



వేములవాడ : హోలీ సంబురాల్లో న్యాయవాదుల

వేములవాడ రూరల్/వేములవాడ/ఎల్లారెడ్డిపేట/సిరిసిల్ల టౌన్, మార్చి 14 : సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు బొల్లి రామ్మోహన్, న్యాలకొండ రాఘవరెడ్డి, కుంబాల మల్లారెడ్డి, జక్కల నాగరాజు, పడిగెల రాజు, సామల శ్రీనివాస్, కూరపాటి శ్రీధర్, సిరిగిరి మురళి, గుండ్లపల్లి పూర్ణచందర్, మీరాల భాస్కర్‌యాదవ్ నాయకులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. వేములవాడ కోర్టు ఆవరణలో హోలీ ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, వేములవాడ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయికి న్యాయవాదులు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, గడ్డం సత్యనారాయణ రెడ్డి, కొళ్ల శ్రీనివాస్, గుండ రవి, జనార్దన్, పిల్లి మధు, రేగుల రాజ్ కుమా ర్ ఉన్నారు. వేములవాడ రూరల్‌లో మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.